
పర్యావరణ పరిరక్షణ ప్రమాణం
ప్రజల ప్రతి స్పందన కార్యక్రమం
గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న 2021, సమయం : సాయంత్రం 5-00 గం॥లకు
నిర్వహకులు :- కె. ఉమ లెక్చరర్
ప్రభుత్వ పాలన శాస్త్రం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల - వనపర్తి
REDUCE
REUSE
RECYCLE
GREEN ADS 9440388174
వనపర్తి మున్సిపాలిటీ సహకారంతో...


RECYCLE

# విజ్ఞాపన

వనపర్తి పౌరులకు విజ్ఞప్తి

మన వనపర్తి ఒక విద్యాకేంద్రంగా ఉన్నత విద్యాను అందిస్తున్న పట్టణంగా విద్యావంతులైన సమాజంగా గుర్తించబడ్డది బాధ్యయుతమైన మానవులుగా మేధావి వర్గాలుగా ప్రకృతి పునరుద్ధరణకు, పర్యావరణ పరిరక్షణకు సన్నద్ధులైన సామాజిక కార్యకర్తలందరికి ఇదే మా ఆహ్వానం

**అక్టోబర్ 2వ తేదిన అంటే "గాంధీజయంతి" రోజున సాయంత్రం 5-00 గం॥లకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో "పర్యావరణ పరిరక్షణ ప్రమాణ"** కార్యక్రమము నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమములో వ్యర్థాల నిర్వహణ ద్వారా ఆదాయ మార్గాలను ఎలా పొందవచ్చో వివరిస్తారు

ఒక బుద్ధి జీవిగా సంఘ జీవిగా ప్రాచీన భారతీయ సంస్కృతికి వారసులుగా భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా చైతన్యవంతులుగా ప్రతి వనపర్తి వాసి తన వంతు కర్తవ్యంగా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి హజరు కావాల్సిందిగా ప్రార్థన

నిర్వాహకులు :

**కె. ఉమ లెక్చరర్**

**ప్రభుత్వ పాలన శాస్త్రం**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల వనపర్తి**

జనంసాక్షి

# అక్టోబర్ 2 గాంధీ జయంతి న పర్యావరణ పరిరక్షణ ప్రమాణ కార్యక్రమం

## రాబోయే 30 సంవత్సరాల్లో మానవాళి ఆయుష్షు, ఆరోగ్యం సగమే: డాక్టర్ మురళీధర్

**వనపర్తి (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ ప్రమాణ కార్యక్రమాన్ని అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున సాయంత్రం ఐదు గంటలకు కు నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన పాంప్లెట్ ని కొంత మంది పట్టణ ప్రముఖుల చేత శుక్రవారం జిల్లా కేంద్రంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మురళీధర్ మాట్లాడు తూ మానవాళి పర్యావరణం పై దృష్టి సారించకపోవడం వల్ల వాతావరణం లో అసమతుల్యం ఏర్పడుతున్నాయ ని అందుకు ఫలితంగానే కరోణ అలాంటి మరెన్నో కంటికి కనబడని జబ్బులను విపత్తులను మనం చూస్తున్నాం ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు



పర్యావరణంలో అసమానతలు ఇలాగే కొనసాగితే రాబోయే 30 సంవత్సరాల్లో మనుషుల ఆరోగ్యం క్షీణించి ఆయుష్ సగానికి సగం పడిపోతుందని మానవాళి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. రేవతి కార్యక్రమ నిర్వాహకురాలు ప్రభుత్వ లెక్చరర్ కే .ఉమా మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో విద్యావంతులు, మేధావులు, విజ్ఞులైన ప్రజలు ఉన్నారని వారి జీవన శైలి లో నిమగ్నమై పర్యావరణం పై శ్రద్ధ చూపడం లేదని వారి బాధ్యతలను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు ఆహార పదార్థాల వ్యర్థాన్ని చెత్తను ఇంట్లోని సేంద్రియ ఎరువుగా మార్చుకునే విధానం ద్వారా డెమో ద్వారా చూపించడం జరుగుతుందని అలాగే సేకరించిన చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా యువత కు ఎలా ఉపాధి పొందవచ్చు తెలిపే కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నట్లు పాల్గొంటారని ఈ కార్యక్రమానికి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ జర్నలిస్ట్ ఓంకార్, అడ్వకేట్ నాగేశ్వర్, భరత్, ఉత్తర య్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


జనవిజ్ఞాన వేదిక తెలంగాణ
JVV
3వ జిల్లా మహాసభ
జనవిజ్ఞాన వేదిక వనపర్తి జిల్లా కమిటి
2021-10-2 12:17

# చెత్త రహిత పట్టణంగా మార్చుకుందాం




సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, మే 18: రాష్ట్రంలోనే వనపర్తి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా మార్చుకుందామని మునిసిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం తడి-పొడి చెత్తపై కమిషనర్ విక్రమసింహారెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే వారికి ప్రజల సహకారం తోడైతే ఫలితం అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఆర్పీలు ప్రతీనెల నిర్వహించే సమావేశంలో తడి-పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాధ్యత రహితంగా రోడ్లపై చెత్తను పారబోసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఉమ, డాక్టర్ ఇస్మాయిల్, శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్పీలు పాల్గొన్నారు.


ATM
శాఖ
గ్రంథాలయం - రేమద్దుల
మం॥ పాముగల్, జిల్లా॥ వనపర్తి